# నవజీవనం

ఇచ్ఛాపురపు జగన్నాధరావు

---

టెలిఫోను మ్రోగింది ..

శేఖరం విసుగ్గా తీశాడు... "ఎవరది?. .శేట్ చందూలాల్? . ఆ... బాకీ గడువు నాలుగు రోజుల క్రితమే అయిపోయింది... క్షమించాలి .. చాలా విచారిస్తున్నాను..."

... .. ...

"చాలా డబ్బుచిక్కుల్లో పడ్డాను.. లేక పోతే ఆనాడే తమబాకీ తీర్చేసిఉందును .. నిజమే... కాని నా కష్టాలుకూడా తమరు కొంచెం ఆలోచించాలి... మరోవారంలో ఎలాగైనా"

. ... ...

"మరేంచేస్తాను?... తమఇష్టం కానియ్యండి"

టెలిఫోన్ రిసీవర్ విచారంగా క్రిందపెట్టేసి కుర్చీలో జేరబడ్డాడు శేఖరం... చందూలాల్‌కి తాను ఆరువేల రూపాయిలు బాకీ!... ఆరు మాసాల క్రిందటనించి అతనివాళ్ళ అడుగుతున్నాడు- మరునాడు సాయంకాలానికి ఎలాగైనా తీర్చకపోతే దావావేస్తానని బెదిరిస్తున్నాడు-

కాని తానేం చెయ్యగలడు? మదరాసు వచ్చేసరికి తానొక లక్షాధికారి; వ్యాపారంచేసి ఆర్జిదా మనుకుని జాగ్రతలోనే మొదలుపెట్టాడు... కాని అది తనకి విపరీతపరిస్థితులు కల్పించింది- తన పెట్టుబడిఅంతా పాకీస్తాన్‌లో స్తంభించిపోయింది; ఆ ధనం తనకి తిరిగి చేరదు-

ఈలోపున మదరాస్‌లోనే వ్యాపారం చెయ్యడానికని నలభైవేల రూపాయిలు అక్కడా అక్కడా అప్పుతెచ్చాడు... తనకి బోలెడు పరపతి ఉందిగా? అందరూ ఇచ్చారు అడగ్గానే- ఆ డబ్బు తాను వ్యాపారంలో పెట్టి బంగారం కొన్నాడు... మర్నాటినించీ ధర తగ్గిపోయింది.

రోజురోజుకీ ధరతగ్గిపోతూంటే తానొకరోజున అమ్మేశాడు, మరునాడు హఠాత్తుగా బంగారం ధర పెరిగిపోయింది.

ఇన్నివిధాలు చాలక భగవంతుడు తనకి చోరభయంకూడా కల్పించాడు. తనని బంధించి ఇంట్లోని ఇరవై రూపాయిల కేష్ పట్టుకుపోయారు దొంగలు.

బూట్లచప్పుడూ అతని ఆలోచనా తరంగాలకంతరాయం కలిగంది· అతను తలెత్తిచూచాడు.

మిస్టర్ మురళి! ఒకప్పుడు తన స్నేహితుడు 'ఒకప్పుడు' అంటే తానుపచ్చగా ఉన్నరోజుల్లో అన్నమాట తరువాత తనధనం అయిపోవడం చూసి తనకినెమ్మదిగా దూరం కాసాగాడు_ ఒకసారి తాను ఏదో అవసరానికి వందరూపాయలు పుచ్చుకుంటే ఆబాకీఅడగడానికివచ్చాడు ఎంత మిత్రద్రోహం! తనవెన్ని వందలు తినలేదు వాడు?!

శేఖరం మాట్లాడకుండా నూరు రూపాయిలు జేబులోంచి తీసి మురళికిచ్చేశాడు? కూర్చోమని కూడా అనకుండా సంతోషంగా మురళి నిష్క్రమించాడు-

ధనహీనుడైన తన గౌరవం ఆమూడునెలల్లో ఎంతపలచబడి పోయింది_ క్లబ్బులో తనతో మాట్లాడే వారు లేకు కరతయారు? దాంతో ఈబాకీదారుల అవమానపరిచే మాటలు—

శశి మూలుగు వినిపించింది; ఆమె మాటలు జ్ఞప్తికివచ్చాయ్— "ఎలాగా! బి. ఏ ప్యాసయ్యారు...ఏదో ఉద్యోగం చూసుకుంటె మనకీ బాధలుండవ్! కారూ ఇల్లు అమ్మేస్తే బాకీలు తీరిపోతాయ్-

శేఖర్ వళ్ళు మండిపోయింది. తానుద్యోగం చేస్తాడా? ఒకడిక్రిందా? ఛీ అంతకన్నా...

గడియారం నీరసంగా మూడు కొట్టింది?

శేఖరం కారులో స్టీరింగ్ వీల్ పట్టుకొని కూర్చున్నాడు? గేటు దాటి కారు నెమ్మదిగా వేగాన్ని పొందుతూంది,

అరగంట దాటేసరికి కారు ఊరవతల నిర్మానుష్యమైన రోడ్డులో పోతోంది? వేగంగా చాలా వేగంగా దురదృష్టవంత వేగంగా?

శేఖరానికి తెలుసును ఇంకతానేమీ చెయ్యకూడదని? ఏమన్నా చేస్తే తను మళ్ళా బ్రతకవలసిందే! దరిద్రపు బ్రతుకు-

... .. ..

గోలచేస్తూ కారు బ్రేకులుపడ్డాయ్! వణకుతూ రోడ్డుప్రక్కన పడ్డ ఒకముసలి ప్రక్క నిలిచింది ఆకారు

ముసలి ఏడుస్తూ అన్నాడు- "చచ్చిపోదును బాబూ ఎంత జోరుగా నడిపేశారు!"

శేఖరం ఏదో ఆలోచించి అన్నాడు .. నీ ఇల్లెక్కడ తాతా?"

వణుకుతూ తాత అన్నాడు. "ఇల్లేమీ లేదు బాబూ నాకు ఎవ్వరూ లేరుకూడా .. ఇలాగే తిరుగుతూ జీవనం గడుపుతూంటాను"

శేఖరం మళ్ళా ఆలోచనలో పడ్డాడు... పండిపోయిన వృద్ధుకి ఇన్ని కష్టాలలోను జీవితం రావాలి! ఎందుకో? అతనిదే అడిగాడుకూడా...

ముసలి అన్నాడు... "చచ్చి సాధించేదుంది బాబూ?"

శేఖరం మాట్లాడలేదు . జేబులోని ఒక నోటుతీసి వాడి చేతిలో పెట్టాడు ...

కారు వెనక్కి మళ్ళింది... వేగంగా పోతోంది పట్టణంవైపు .. త్వరలోనే అది శేఖరం ఇంటిదగ్గర ఆగింది... ... ...

♦ ♦ ♦

శేఖరం ఫోనుతీశాడు...

"నేను... శేఖరం... ఇల్లూ, కారూ... రేపు వేలంవెయ్యదలచుకొన్నాను ...... ఆ! .."

అతను లోపలికి వస్తూంటే నీరసంగా అడిగింది శశి- "ఎక్కడకు వెళ్ళారు?"

తడుముకోకుండా అతనన్నాడు "ఉద్యోగం కోసం"

★

---

( 14 పేజీ తరువాయి )

డాను వెళ్ళిపొమ్మని_ ఈరసభాసనుచూచి పెళ్ళికొడుకు గర్జించాడు_ 'అన్యాయం చేశారని' చంద్రుడు తను తెచ్చిన చదివింపుల మూటను వెంకట్రామయ్యకిచ్చి వెళ్ళాడు_ పెళ్ళికొడుకు ఒప్పుకోలేదు .ఆమూటను చూపించి వెంకట్రామయ్యను జానకిని తూలనాడాడు! మూటవిప్పి చూచారు! లేఖ కనపడింది...ఆవుద్రేకంలో వెంకట్రామయ్య లేఖను జానకిమొఖాన కొట్టాడు- "ఇకసుఖపడూ వెధవలం" జానకి లేఖవిప్పి చూసింది, చూచి. .చూడటం ..అంతే మొదటిమాట! "సోదరీ"_ ఈలోకంతో బంధాలు తెంచుకొంది; వివాహమంటపంలో శవం జానకి నచ్చిపోయింది! ఈవార్త అప్పుడే మామిడితోటలో కూర్చొనపోతున్న చంద్రుడు విన్నాడు_ అంతే మరుసటి క్షణంనుంచి అతను ఉన్మాదుడు... రౌడీ ..దోపిడికాడు- అప్పట్నించి అతనివెంట కర్రలో కత్తిలోవున్న గేక పెద్దమురా ..ఎందుకు; జానకిలాంటి వాళ్ళుంటారని! ఆపెద్దమనుష్యులు నిత్యం, చావుదెబ్బలు అనుభవించటానికి! అతనుమట్టుకు మామిడిచెట్టును మాత్రం విడిచి పెట్టడు_ అతనిమూలా గ్రామంలో తిరుగుతుంది-